# కేంద్రానికి రైతు బాగు పట్టదా?

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 06, ఫిబ్రవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## విభజన హామీలు అమలు ఎక్కడ ?

### లోక్‌సభ చర్చలో ఎంపీ నామ నాగేశ్వరరావు



న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

బడ్జెట్‌లో ఏదో ఉంటదని ఊహిస్తే వ్యవసాయ రంగానికి, రైతులకు సర్వం మొండిచేయి చూపించారని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నే, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణం సందర్భంగా జరిగిన చర్చలో నామ పాల్గొని మాట్లాడారు. ఇప్పటికీ రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేశారని అన్నారు. బడ్జెట్‌లో కనీస మద్దతు ధర అమలు గురించిన ప్రస్తావనే లేకపోవడం వల్ల అన్నదాతలు నిరాశ చెందారని అన్నారు. పి.ఎం. కిసాన్ సాయాన్ని రూ. 6వేలు నుంచి 10 వేలకు పెంచుతారని ఊదరగొట్టారని, కానీ బడ్జెట్‌లో ఎక్కడా ఆ ఊసే ఎత్తకపోవడం రైతులపై వారికున్న ప్రేమ ఎటువంటిదో స్పష్టమవు తుందని అన్నారు. కానీ దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణాలో వ్యవసాయానికి , రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని,దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు బంధు పథకం ప్రవేశపెట్టి, మిగతా 2లో..

## ఈవీఎంల తనిఖీలు

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల తనిఖీలు
- జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

4లో






## గ్రామీణ వైద్యుల్ల సమస్యల పరిష్కారం నా బాధ్యత

- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

5లో

## కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండకదాం

- జిల్లా సదస్సులో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

5లో





## రారండోయ్ వేడుక చూద్దాం..!

4లో

## మత్తుకు చిత్తవుతున్న యువత

3లో



# కేంద్రానికి రైతు బాగు పట్టదా?

(మొదటిపేజీ తరువాయి..)

ఎకరాకు రూ. 10వేల పంట పెట్టుబడి సాయం అందించినఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘన చరిత్ర కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. 2022-23నాటికి దేశంలో రైతుల ఆదాయాన్ని డుబల్ చేస్తామని చెప్పారు.. కానీ బడ్జెట్‌లో ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు.కానీ తెలంగాణలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు మద్దతు ధర ఇచ్చి, రైతుల ఆదాయాన్ని కేసీఆర్ రెట్టింపు చేసిన చరిత్ర ఉందన్నారు.

**జిల్లాలో నవోదయ విద్యాలయం ఎక్కడ?**

విభజన హామిలు అమలు విషయంలో కేంద్రం తెలంగాణ పట్ల తీవ్ర వివక్షతనే ప్రదర్శిస్తూ వచ్చిందని, ఇంత వరకు చాలా హామిలు అమలుకు నోచుకోలేదని ఎంపీ నామ ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్రంలో 33 జిల్లాలున్నాయని, జిల్లాకో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇంతవరకు కేవలం 9 మాత్రమే ఏర్పాటు చేశారని, మిగతా వాటి గురించి ఎన్నిసార్లు ప్రస్తావించినా, ఎంత పోరాడినా ఇంత వరకు ఎందుకు మంజూరు చేయాలేదో కేంద్రం సమాధానం చెప్పాలని నామ లోక్‌సభ సాక్షిగా నిలదీశారు. ఈ విషయంలో కేంద్రం మొండిగా వ్యవహరిస్తుందన్నారు.విభజన చట్టాన్ని తెచ్చి పదేళ్లు కావస్తున్నా నేటికీ చాలా హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. తెలంగాణకు సంబంధించి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, జిల్లాలో నవోదయ విద్యాలయం వంటి హామీల కోసం పెద్ద ఎత్తున పోరాడామన్నారు.

**ఆయిల్‌పామ్‌కు మద్దతు ధర కల్పించాలి**

దేశంలోనే అత్యధిక స్థాయిలో తెలంగాణలో ఆయిల్ పామ్ పంట సాగవుతుందని, ఆయిల్ పామ్‌రైతులకు కనీస మద్దతు ధర లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇండోనేషియా, మలేషియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున ఈ పంట సాగువుతుందని, కానీ తెలంగాణలో కేసీఆర్ సర్కార్ ఇచ్చిన సబ్సిడీలు, ప్రోత్సాహం వల్ల పెద్ద ఎత్తున ఈ పంట సాగువుతుందని, తన పార్లమెంట్ పరిధిలో కూడా భారీగా ఈ పంట ఉందని, కానీ మద్దతు ధర లేకపోవడం వల్ల ఇబ్బందిపడుతున్నారని తెలిపారు.

**ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించే ప్రసక్తేలేదు**

కృష్ణా నదిపై ఉన్న నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి సాగునీటి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల తెలంగాణ సమాజానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని, ఈ విషయంలో పునరాలోచన చేయాల్సిందేనని నామ డిమాండ్ చేశారు. తెలంగాణ సమస్యను పరిష్కరించి, తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజల హక్కులుకు నష్టం కలిగించే ఏ అంశాన్ని అంగీకరించే ప్రసక్తేలేదని నామ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తూ ప్రస్థుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం, కష్టం కలిగే ప్రమాదం ఏర్పదిందని, ఈ విషయంలో బీఆర్ఎస్ ముందుండి పోరాడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులు కాపాడేందుకు క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ముందుకు పోతామని నామ లోక్‌సభలో ప్రకటించారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధిని కేసీఆర్ సర్కార్ 10 ఏళ్లలో చేసి, చూపించారని, వ్యవసాయాన్ని అగ్రగామిగా తీర్చి దిద్దారని అన్నారు.

**10 ఏళ్ల పోరాట ఫలితమే గిరిజన యూనివర్శిటీ**

విభజన చట్టంలో గిరిజన యూనివర్శిటీ గురించి ఉన్నా ఇంతకాలం ఇవ్వలేదని, 10 ఏళ్లుగా బీఆర్ఎస్ చేసిన పోరాటాల ఫలితంగా గిరిజన యూనివర్శిటీ ఏర్పాటవుతుందని అన్నారు.ఇది కేసీఆర్ సర్కార్ సాధించిన ఘన విజయమన్నారు. దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధికి కేసీఆర్ సర్కార్ ఎంతో కృషి చేసిందని పేర్కొంటూ తన నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జాతీయ రహదారుల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. ఏది ఏమైనా దేశాభివృద్ధికి మనమంతా సమైఖ్యంగా ముందుకు సాగుదామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## లూర్ధమాత గ్రోటో ప్రతిష్ట వేడుకలో పాల్గొన్న సండ్ర



**సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** వేంసూరు మండలం, రామన్నపాలెం గ్రామంలో చర్చి వార్షికోత్సవ మరియు లూర్ధమాత గ్రోటో ప్రతిష్ట వేడుకలో సండ్ర వెంకట వీరయ్య గారు పాల్గొన్నారు. చర్చి వార్షికోత్సవ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగస్వామ్యం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్య గారిని చర్చ్ పాస్టర్లు నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలా వెంకట రెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పుచ్చకాయల లక్ష్మి శంకర రెడ్డి , కుక్కపల్లి సత్యనారాయణ, బల్లెం చిన్న కోటయ్య, పడకంటి కొండల రావు, ప్రసాద్ రెడ్డి, కారుమంచి వెంకటేశ్వరరావు, బల్లెం నాగేశ్వర రావు, పులగం ప్రభాకర రెడ్డి, కొప్పుల యోహాన్, కావూరి సతీష్, జుంజునురి మరియమ్మ, రాఘవులు, బుచలు, ప్రభాకర్, గోపి, కాంతా రావు, రాజ, కావూరి రమణ, నాల్లమోతు ప్రసాద్, కుక్కపాల్లి సుధాకర్, తదితరులున్నారు.

## సీఐ శ్రీ హరికి అభినందనలు



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** రఘునాధపాలెం మండల పోలీస్ స్టేషన్ నూతన సిఐగా నియమితులైన శ్రీహరిని కోటపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొంటె ముక్కుల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలం మహిళా అధ్యక్షురాలు బండి రమా గారు తంగెళ్లపల్లి వెంకన్న గారు పగిళ్ల కృష్ణ తగరం ఉప్పల్లి కోటపాడు యూత్ బరిగల ఉపేందర్ సాజిద్ లక్ష్మీనారాయణ నాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం కరుణగిరి ప్రాంతంలోని రాజీవ్ స్వగృహలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి, చేతిని విరగ్గొట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ కు సోమవారం ఇచ్చిన ఫిర్యాదు కోరారు. ఈ ఘటన ఆటవిక చర్యను ప్రతిబింబిస్తున్నదని అన్నారు. ఈ ఘటన నందమూరి అభిమానులను, వారి మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. ఇటువంటి దుశ్చర్యకు పాల్పడడం ఎంతో బాధాకరమని, విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నించడం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నామన్నారు. ఇటువంటి దుష్టత్వాన్ని తీవ్రంగా ఖండిస్తూ, గర్హిస్తున్నానని చెప్పారు.

## కొమ్ము రమను సన్మానించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మంలో జరిగిన మైనారిటీ గ్రామీణ వైద్యుల మహాసభలో సింగర్ కొమ్ము రమ ను ఆహ్వానించారు . పాటలు పాడి అందరినీ అలరించారు . ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు . ఖమ్మం జిల్లా సుబ్లేడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో చిన్నతనం నుండే జానపద పాటలు పాడుతూ , ఇటీవల హైదరాబాదులో జరిగిన దూరదర్శన్ టీవీ ఛానల్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి జానపద పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి అలాగే బొంబాయిలో జరిగిన జాతీస్థాయి జానపద పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని తన పాటతో చాటి చెప్పారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ మల్టిపుల్ గాయకుడు మూసా , రైటర్ సింగర్ ఫక్రుద్దీన్ , గ్రామీణ వైద్యుల వ్యవస్థాపక అధ్యక్షులు నజీరుద్దీన్ , జిల్లా అధ్యక్షులు హసన్ , గౌరవ అధ్యక్షులు నేరేడ హసన్ , సెక్రటరీ జాన్ మియా , కోశాధికారి బాబు సాహెబ్ ల ఆధ్వర్యంలో కొమ్ము రమ ను తుమ్మల నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు . జాతి స్థాయిలో గాయనిగా గుర్తింపు పొందినందుకు ఖమ్మం జిల్లా వాసులు హర్ష వ్యక్తం చేశారు.

## బాణాపురం గ్రామ పంచాయతీలో... పాలకమండలికి ఘన సన్మానం





**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి:** ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం గ్రామంలో గత ఐదు సంవత్సరాలలో బాణాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిన సర్పంచ్ ఆవుల రమా లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ చింతకాయల రామారావు, పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు వివిధ హోదాలో ఉన్న మండల అధికారులు, నాయకులు, గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని సర్పంచ్ సేవలు అభినందనీయమన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలు వెన్ను తట్టి వారిలో ధైర్యాన్ని నింపుతూ అందరికి అందుబాటులో ఉంటూ నేనున్నానంటూ భరోసా కల్పించారన్నారు, వారితోపాటు గ్రామ కార్యదర్శి,పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామానికి అవార్డులు రావడంలో కీలక పాత్ర పోషించినందుకు వారిని గ్రామస్తులు అభినందించారు.. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో భారీ గజమాలతో సర్పంచ్ దంపతులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లవేళల అండగా ఉన్న ప్రజల సహకారంతో పాలకవర్గం అండదండలతో గ్రామాన్ని అభివృద్ధి దిశలో ఉంచానని ప్రభుత్వ ఆదేశానుసారం పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ క్రీడా ప్రాంగణం అంతర్గత సిసి రోడ్లు ఇలా అనేక రకాల అభివృద్ధి పనులు నా హయాంలో జరగటం అదృష్టంగా భావిస్తున్న అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న మండల నాయకులు, అధికారులు గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి దుర్మరణం



కెరటం న్యూస్ ఫిబ్రవరి 5 దుమ్ముగూడెం : ట్రాక్టర్ బోల్తా పడి తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన తుష్టి. శ్రీను ( 30) దుర్మరణం పాలైన సంఘటన తెలంగాణ సరిహద్దు ఆంధ్ర రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా ఎటపాక మండలం సీతంపేట లో సోమవారం చోటు చేసుకుంది ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన తుష్టి శ్రీను గిరిజన రైతు కొద్దిపాటి వ్యవసాయం చేసుకుంటూ కూలి నాలు చేసుకుంటూ జీవిస్తున్నాడు ఈ క్రమంలో సీతానగరం గ్రామ%శీ% కొంద్రు శ్రీను కిచెందిన జామాయిల్ లోడు సారపాకలో బిపిఎల్ ఫ్యాక్టరీలో దిగుమతి చేయడానికి డ్రైవర్ గా సోమవారం కూలికి వెళ్ళాడు సారపాక బిపిఎల్ ఫ్యాక్టరీలు దిగుమతి పూర్తి చేసుకుని సుమారు రెండున్నర మూడు గంటల సమయంలో సీతానగరం గ్రామానికి తిరుగు ప్రయాణం అవ్వగా ఆంధ్ర రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా ఎటపాక మండలం సీతంపేట గ్రామ చివరికి చేరుకునే లోపు ట్రాక్టర్ ఎడమ ముందు చక్రం కింగ్ పిన్ను విరిగింది దీంతో ట్రాక్టర్ అదుపు తప్పక ట్రాక్టర్ కు ఉన్న ట్రక్కు కూడా ఊడిపోయి ట్రాక్టర్ ఇంజన్ ని ఢీకొట్టడంతో ట్రాక్ ర్ తిరగబడి శ్రీను డాక్టర్ కిందపడి తలకి తీవ్ర గాయమై నోటి నుండి ముక్కు నుండి రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు అతనితో పాటు సీతానగరం గ్రామానికి చెందిన కొంద్రు చరణ్ తుష్టి మనోజ్ లు ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ ఉండగా. ఈ ప్రమాదంలో వారు ఇరువురు కూడా గాయపడ్డారు ఈ ప్రమాదానికి ప్రత్యక్ష సాక్షులైన వీరు ఇరువురు మృతుడు శ్రీను కుటుంబీకులకు ఫోన్ ద్వారా ప్రమాద సంఘటన గురించి తెలియపరచగా భార్య అతని కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు ప్రమాద సంఘటన కోసం తెలుసుకున్న ఎటపాక పోలీసులు మృతదేహాన్ని భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కి తరలించారు తనను చర్ల మండలం కలివేరులో తమ బంధువు లు వద్ద జరిగే శుభకార్యానికి వెళ్ళమని తన భర్త తనను బస్సు ఎక్కించి పంపించి పనికి వెళ్ళాడని పనికి వెళ్ళిన తన భర్త డాక్టర్ ప్రమాదంలో మరణించి వివిధ జీవిగా కనిపిస్తుండడంతో భార్య తన ఆవేదనను చెప్పి బోరుణ విలపించింది మృతుడు శ్రీనుకి భార్య తోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు ఈ మేరకు ఎటపాక పోలీస్ స్టేషన్లో మృతుని భార్య రమ్య ప్రమాద ఘటనపై ఫిర్యాదు చేసింది శ్రీను ట్రాక్టర్ ప్రమాదంలో మరణించడంతో ఆ కుటుంబంలో సీతానగరం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## చదువే అభివృద్ధికి మూలం: టీపీసీసీ సభ్యులు మహ్మద్ జావేద్




రఘునాథ పాలెం, కెరటం న్యూస్: సమాజంలో పౌరులకు అత్యున్నత స్థాయి విలువలు ఇచ్చి గౌరవంగా కీర్తించబడాలి అంటే ఏకైక వజ్రాయుధం చదివేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు మహమ్మద్ జావిద్ అభిప్రాయపడ్డారు. ఖమ్మం నియోజకవర్గం బల్లేపల్లి ఎస్ ఎఫ్ఎస్ స్కూల్‌లో యాన్యువల్ డే 2024 జెనిత్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ అనంతరం మోటివేషన్ స్పీచ్ అందించారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8 వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు గారు రబ్బానీ, కొంటేముక్కుల నాగేశ్వరరావు, అనాసి రాధాకృష్ణ, ఏలూరి రవికుమార్, శంకర్ నాయక్, శ్రీ శైలం, వసీం తది తరులు పాల్గొన్నారు.

# మత్తుకు చిత్తవుతున్న యువత

- అధికారులూ దృష్టి సారించండి
- విద్యార్థి, యువతే లక్ష్యంగా పెట్రేగిపోతున్న మత్తు మాపియాకు అడ్డుకట్టవేయాలి
- విద్యా సంస్థల వద్ద నిఘా పెంచండి
- సీపీకి ఏఐఎస్ఎఫ్ వినతి

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: గంజాయ్... ఎంజాయ్... అంటూ మత్తు పదార్థాలకు బానిసవు తున్న విద్యార్థి, యువత ను కాపాడి రేపటి భారతావనిని నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఖమ్మంలో సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాల యంలో సిపి సునీల్ దత్‌కు వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాల యాలను అడ్డాగా చేసుకొని విక్రయదారులు విద్యార్థులు, యువకుల జీవితాలతో చెలగాటమా డుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరికి మత్తు పదార్థాలు అలవాటు చేస్తుంటే మరికొందరిని మత్తు పదార్థాల రవాణాకు ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లోని విద్యార్థులపై ఈ ప్రభావం ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే గంజాయి విక్రయదారులు విద్యాలయాలు, హాస్టల్స్‌ను అడ్డాలుగా మలుచుకుంటున్నారన్నారని తెలిపారు. విక్రయిదారులు కొన్ని అడ్డాలను ఎంచుకొని అడ్డాలకు గంజాయిని అందజేస్తున్న పరిస్థితి దారుణంగా ఉందన్నారు. హాస్టల్ విద్యార్థులు, విద్యను అభ్యసిస్తున్న బాలురు, ఉపాధి లేక ఖాళీగా ఉంటున్న వారిని ఎంచుకొని గంజాయి రవాణాకు ఉపయోగిస్తున్నారని ఇది అత్యంత దాయనీయమని పేర్కొన్నారు. కొద్ది సమయం కేటాయిస్తే ఎక్కువ డబ్బు వస్తుండడంతో విద్యార్థులు, యువకులు



రవాణాకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత ఎడ్యుకేషన్ హబ్ గా ఖమ్మం నగరం అవతరిస్తున్న తరుణంలో ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి ఎక్కువ శాతం విద్యార్థులు వస్తుండడంతో విద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఆసరాగా చేసుకొని విద్యార్థులను యువకులను మత్తులో దించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి విద్యాలయాల్లో నిఘ పెంచి విద్యాలయాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా చందులాల్ నిఖిల్ ప్రతాప్ రాజు నరేష్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌డీసీని రద్దు చేయాలి



- అటవీ అభివృద్ధి పేరుతో వ్యాపారం చేస్తున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర వ్యాప్తంగా అటవీ అభివృద్ధి సంస్థ సాగుచేస్తున్న 62 వేల ఎకరాలను ఆదివాసీ సొసైటీలకు ఇవ్వాలి

కొత్తగూడెం ప్రతినిధి, కెరటం న్యూస్: పర్యావరణ సమతుల్యతను దెబ్బ తీస్తున్న అటవీ అభివృద్ధి సంస్థ (ఎఫ్ డీసీ)ని రద్దు చేయాలి చేయాలని కోరుతూ సోమవారం తేదీ:05.02.2024 భద్రాద్రి కొత్తగూడెం %ణఆర్‌ణఆ తీవజఋఋఐవ శీటఋఙ-ఎఐత్% రవీందర్ నాథ్ గారికి ఆదివాసీ జీవన విధానం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ వినతి పత్రం లో విషయాలు ఈ క్రింద పత్రికా ప్రకటనలో ఇవ్వడం జరుగుతుంది. 1976 సంవత్సరం నుంచి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ఎకరాల అటవీ భూములను అటవీ శాఖ నుంచి అటవీ అభివృద్ధి సంస్థ (ఎఫ్ డీసీ) లీజుకు తీసుకుంటున్నది. ఈ భూములను అటవీ అభివృద్ధి పేరుతో తీసుకొని వారు కేవలం వ్యాపారం మాత్రమే చేస్తూ ఈ 48 సంవత్సరాలలో వేల కోట్ల రూపాయలు దండుకున్నారు. ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా 27478.84 ఎకరాలు, మెదక్ జిల్లాలో 5352.05, కాగజ్ నగర్ 11648.01, మేడ్చల్10470.50, వరంగల్ 7412.13 జిల్లాల్లో కలిపి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 62359.05 ఎకరాల్లో వీరు జమాయిల్, వెదురు, జీడిమామిడి, టేకు వంటి పంటలను సాగుచేస్తూ అటవీ అభివృద్ధి కి తిలోదకాలిచ్చి వ్యాపారం చేస్తున్నారు. అటవీ భూములను అత్యంత కారు చౌకగా కేవలం ఎకరం రూ. 8 /-( అక్షరాలా ఎనిమిది రూపాయలు) చెల్లిస్తూ కోట్ల రూపాయల వ్యాపార సామ్రాజ్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా షెడ్యూల్ ప్రాంతాల్లో ఉంటూ 1/70, పెసా చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు. వీరి ఇన్నేళ్ళ వ్యాపారంలో ఏనాడూ ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి చూపించింది లేదు. కనీసం విద్య, వైద్యం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయకుండా ఈ ప్రాంత వనరులు దోపిడీ చేస్తున్నారు. నిజానికి వీరు వ్యాపారంలో 10 శాతం ఈ ప్రాంతాల అభివృద్ధి కోసం ఖర్చు చేసినా కోట్ల రూపాయల అభివృద్ధి జరిగి ఉండేది. వీరి మూలంగా జీవ వైవిధ్యం పూర్తిగా దెబ్బదింటున్నది. వన్య ప్రాణులు, పక్షులు నిలువ నీడలేక ప్రాణాలు కోల్పోతున్నాయి.భూమిలో ఉండే సహజ క్రిమికీటకాలు నశిస్తున్నాయి. దీని పర్యవసానం పర్యావరణ సమతుల్యత దెబ్బదిని ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడుతున్నాయి. వీరి లాభాలకోసం వారు సాగుచేసే పంటలకు ఎరువులు పురుగు మందుల వాడకం కూడా చేస్తూ బంగారం లాంటి అటవీ భూములను సర్వనాశనం చేస్తున్నారు. ఇది సమాజానికి ఏమాత్రమూ మంచిది కాదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి మండలంలో 7856.55 ఎకరాలు, పాల్వంచ మండలంలో 1720.48 ఎకరాలు, పినపాక మండలంలో 618.61 ఎరాలు, బూర్గంపాడు మండలంలో 1249.40 ఎకరాలు, మణుగూరు మండలంలో 510.60 ఎకరాలు, లక్ష్మీదేవిపల్లి మండలంలో 1750.27 ఎకరాలు, దమ్మపేట మండలంలో 3525.70 ఎకరాలు, అశ్వారావుపేట మండలంలో 4949.35 ఎకరాలు మొత్తం 22180.96 ఎకరాలు ఈ మండలాల పరిధిలో మన జిల్లాలో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ( టీఎస్ ఎఫ్ డీ సీ) సాగుచేస్తుంది. ఈ భూములను ప్రభుత్వం స్వాదీనం చేసుకొని ఈ ప్రాంతంలోని భూమి లేని గిరిజనులకు పంచాలని కోరుకుంటున్నాం. అటవీ శాఖ కూడా తమ విలువైన భూములను కొళ్ళకు ఇచ్చి చోద్యం చూస్తూ, మరోపక్క అమాయక ఆదివాసీలు సాగుచేసుకుంటున్న పోడు భూములు గుంజుకొని వాటిల్లో మొక్కలు నాటే బదులు ఈ భూములను (కార్పొరేషన్ భూములను) పేద గిరిజనులకు పంచి అదే విదంగా ఈ భూములను ఇదే ప్రాంతంలో ఆదివాసీలకు పంచి పండ్ల తోటలను, లేదా ఆయిల్ ఫాం సాగుకు కేటాయించాలని కోరుతున్నాం. కార్యక్రమంలో పి. క్రాంతి సామాజిక కార్యకర్త మరియు జర్నలిస్టు, సోయం బాబూరావు ( చిన్నారి) ఆదివాసీ జీవన విధానం నాయకులు, మడవి రాంబాబు , తాటి రవి, తాండ్ర లక్ష్మణరావు (బుచ్చి బాబు) పాల్గొన్నారు.

## యన్.టి.ఆర్. విగ్రహాని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన ఆరాధ్య దైవం, పేద ప్రజల సంక్షేమం కోసమే ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం యొక్క చేయిని ధ్వంసం చేసిన దుండగుల దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తూ వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, తెలంగాణ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఖమ్మం పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం డిమాండ్ చేసారు. ఈరోజు మధిర నియోజకవర్గ టిటిడిపి కార్యాలయంలో డా.రామనాధం మాట్లాడు తూ, ఖమ్మం పట్టణంలోని కరుణగిరి వద్ద రాజీవ్ గృహకల్ప లో నెలకొల్పిన యన్.టి.ఆర్. విగ్రహం చేయిని విరగకొట్టి ధ్వంసం చేయటాన్ని టిడిపి కార్యకర్తలు గుర్తించారని తెలిపారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమానికే పాటుపడిన ఒక మహా నాయకునిపట్ల యింత నీచంగా, హేయంగా ప్రవర్తిం చడం చాలా దుర్మార్గమని మండిపడ్డారు. పేద ప్రజలకు సేవలందించిన మహనీయుల విగ్రహాలను నెలకొల్పుకుని, నిత్యం వారిని స్మరించుకుంటామని, అలాంటి వారి విగ్రహాలను ధ్వంసం చేయటం, అవమానకరంగా ప్రవర్తించటం లాంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మధిర పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావు, మహిళా విభాగం కార్యదర్శి మేడేపల్లి రాణి, టిడిపి నాయకులు గడ్డం రమేష్, వేల్పుల కొండ, మేడా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల తనిఖీలు

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల తనిఖీలు
- జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్



**ఖమ్మం, ఫిబ్రవరి 5:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో సోమవారం నుండి పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు (ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో, రాజకీ య పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ ఆవరణ లోని ఇవిఎం గోడౌన్ వద్ద ఇవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఇవిఎం ల సిద్ధం కొరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాకు వచ్చిన 3794 బ్యాలెట్ యూనిట్లు,1920 కంట్రోల యూనిట్లు, 2263 వి.వి. ప్యాట్ యంత్రాల పనితీరు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఇవిఎం ల ఎఫ్.ఎల్.సి. పై మూడు రోజుల క్రితమే అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని తెలిపారు. సోమవారం నుండి, ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 7.00 గంటల వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ప్రక్రియ చేపట్టబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఖమ్మం, కల్లూరు ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, తహశీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధులు పున్నయ్య, ఆర్. ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఫ్రాన్సిస్ , టిడిపి పార్టీ ప్రతినిధులు వాసిరెడ్డి రామనాథం, కె.కరుణాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రారండోయ్ వేడుక చూద్దాం..!

- పొంగులేటి ఇంట మరో వివాహ వేడుక
- ఈనెల 18న ప్రసాద్ రెడ్డి తనయుని రిసెప్షన్ మహోత్సవం
- కల్లూరు నారాయణపురంలో భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు ముమ్మరం





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట మరో వివాహ వేడుకకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తనయుడు లోహిత్ రెడ్డి వివాహం ఈనెల 14న దుబాయ్ లో జరగనుంది. వివాహానంతరం రిసెప్షన్ వేడుకను ఈనెల 18న కల్లూరు నారాయణపురంలో నిర్వహించేందుకు భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ఎస్ఆర్ హోరీమ్స్ అధినేత శ్రీనివాస రెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో ప్రజానీకం తరలొచ్చే అవకాశం ఉన్నందుకు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షలాదిగా తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించి, తమ ఆతిథ్యాన్ని స్వీకరించాలని పొంగులేటి ప్రసాద్ రెడ్డి కోరుతున్నారు.



# ఎన్నాళ్లో వేచిన ఉదయం...

- డిప్యూటీ సీఎం మల్లు భట్టికి రొంపిమళ్ళ గ్రామ రైతుల కృతజ్ఞతలు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** రైతుల విజ్ఞప్తి మేరకు జాలముడి కాలువకు సంబంధించి జంగల్ క్లియరెన్స్, పూడిక పనులకు నిధులను మంజూరు చేసిన డిప్యూటీ సీఎం-రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లి విరిసింది. ఎంతో కాలంగా జాలముడి కాలువ పూడికతో రైతుల పంట పొలాలకు నీరు అందక అవస్థలను తొలగించేందుకు భట్టి విక్రమార్క ఆదేశాలు చేశారు. మొదలైన కాలువ పూడిక తీస్తున్న పనులను పరిశీలిస్తున్న డీఈఈ( ఇరిగేషన్), రొంపిమళ్ళ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లమందల శ్రీను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క డ్రీమ్ ప్రాజెక్ట్ జాలముడి ప్రాజెక్ట్. వారు హయాంలో మధిర మండలంలోని జాలముడి, మల్లారం రొంపిమళ్ళ, సిరిపురం కలకోట, వంగవీడు గ్రామలా పంట పొలాలకు నీఱు అందించే ప్రాజెక్టుగా భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో నిర్మాణం చేపట్టి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూశారని అన్నారు. వేల ఎకరాలకు నీటిని అందిస్తున్న జాలముడి ప్రాజెక్టుకు సంబ ంధించిన కాలువ గత ప్రభుత్వ (brs) హయాంలో నిర్లక్ష్యానికి గురై, కంప చెట్లు పూడికతో నిండి పోవడంతో రైతులకు సాగునీరు కాల్వ ద్వారా ప్రవహించే టప్పుడు అనేక అవరోధాలు ఏర్పడి సాగునీరు అందక అవస్థలు పడుతున్న సందర్భంలో రొంపిమళ్ళ గ్రామానికి చెందిన రైతులు ఆ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లమందల శీను ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారికి విజ్ఞప్తి చేయగా వెంటనే వారు స్పందించి కాల్వ పూడికకు, జంగల్ క్లియరెన్స్ కు సంబంధించిన పనులకు నిధులను మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసి వెంటనే పనులను నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారికి రైతుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అదేవిధంగా జాలముడి నుండి రొంపిమళ్ళ వరకు గైడ్ వాల్ ను మంజూరు చేసి రైతుల యొక్క కలను సహకారం చేయవలసిందిగా గ్రామ రైతులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారిని కోరుతున్నారు.

# ఖాళీగా ఉన్న ఉద్యోగ నియామకాలు నోటిఫికేషన్ ద్వారానే నియమించాలి:ఏఎస్పీ ఏవిఎస్పి డిమాండ్



**కెరటం న్యూస్ ఫిబ్రవరి 5 దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను నోటిఫికేషన్ ద్వారానే నియమించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నాయకులు డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ నాయకులు సందర్శించారు ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏ ఖాళీగా ఉన్న ఉద్యోగాలు సిస్టం ఆపరేటర్ అటెండర్ స్వీపర్ వాచమన్ ఉద్యోగాలను నోటి పికేషన్ ద్వారానే నియామకాలు చేపట్టాలనీ ఈ ఈ పోస్టులను ఆదివాసీ నిరుద్యోగులతోనే భర్తీ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఖాళీగా ఉన్న ఈ పోస్టులను ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా దొంగ చాటుగా కొంతమందిని ప్రైవేటు వ్యక్తులను నియమి స్తున్నారనే ప్రచారం జరుగుతుందని అలాంటి అక్రమ నియామ కాలు చేపట్టి ఉంటే తక్షణమే వారిని తొలగించాలని డిమాండ్ చేశారు ఇటీవల దిబ్బగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అటెండర్ నియమించడంపై ప్రిన్సిపాల్ నీ వివరణ కోరగా నియమాకాలు ఏమి జరగలేదని ట్రస్టు ద్వారా నియమించారని ఆయనకి ప్రభుత్వ నుండి ఎటువంటి జీతాలు చెల్లించడం లేదని ఆ వ్యక్తి ఉచితంగా ఇక్కడ పని చేసి విద్య ట్రస్ట్ నుండి జీతం పొందుతున్నాడ నీ అసంబద్ధ సమాధానం చెప్పారని వారు ఆరోపించారు ఈ నియామక వ్యవహారం వెనుక డబ్బులు వసూలు చేసి పోస్టింగ్ ఇచ్చినట్లు అనుమానం కలుగుతుందని దీనిపై ఉన్నతాధికారులు పూజిస్తాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అధికారులు స్పందించకు ంటే ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా జరిగిన ఈ అటెండర్ నియామకంపై కాలేజీ ఎదుట ధర్నా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బాడిస నాగరాజు వెంకటేష్ సోడి సాయి చందు భీమరాజు వరస వీరు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపంలదా నాయకులపై పెట్టిన అక్రమ కేసులకు ఖండన




**కెరటం న్యూస్ ఫిబ్రవరి 5 దుమ్ముగూడెం:** ఖమ్మం సిపి ప్రజా నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ మాస్ లైన్ దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న తీవ్రంగా ఖండించారు మార్చి మూడో తేదీన మూడు విప్లవ పార్టీల ఐక్యత బహిరంగ సభను జయప్రదం చేయాలంటూ గోడ రాతలు రాస్తున్న సిపిఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర నాయకులపై కేసులు పెట్టడం దుర్మార్గమని వెంటనే అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని రామచంద్రుని పేటలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఖండించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కల్పనక్క మండల నాయకులు శంకరు వెంకటేశ్వర్లు శ్రీను రాముడు సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల్ల సమస్యల పరిష్కారం నా బాధ్యత

- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** గ్రామాలలో పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం తన బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలులో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం పదవ మహాసభ సంఘం జిల్లా అధ్యక్షుడు హసన్ అధ్యక్షతన జరిగింది. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి తుమ్మల ప్రసంగిస్తూ గ్రామాలలో మంచి పేరు సంపాదించుకుంటున్న మైనార్టీ గ్రామీణ వైద్యులు తన గెలుపుకూ చేసిన సహాయ, సహకారాలు మరువలేనివి అన్నారు. ఖమ్మం జిల్లా తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం డిమాండ్లు మొత్తం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యుల సమస్యలకు అద్దం పడుతున్నాయన్నారు. వృత్తికి సంబంధించిన సమస్యలు ,గ్రామీణ వైద్యుల కార్యాలయాలకు స్థలాలు అంశంపై దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తు అవసరాలకు సంఘాలకు సంఘ భవనాల అవసరం ఉంటుందని, ఒక రోజు ముందు హైదరాబాదుకు వస్తే సమస్యలు కొన్ని ఇతర మంత్రులకు చెందినవని, వాటిని అయా మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తానన్నారు. తన పర్యటనలో మహాసభ కార్యక్రమం లేదని ,వెళుతూ మార్గమధ్యలో సభకు వచ్చానన్నారు. తన గెలుపులో భాగస్వాములైన మైనార్టీ గ్రామీణ వైద్యుల కు ఈ సందర్భంగా తన కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఆయన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.హసన్ మాట్లాడుతూ తమ సంఘం ప్రధానంగా గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని, ఇదే సమయంలో సంఘం బలోపేతం మే లక్ష్యంగా కార్యాచరణ పెట్టుకుంటామన్నారు. అన్నివేళలా గ్రామీణ వైద్యులకు అండదండలుగా ఉంటామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్. జానీ మియా మాట్లాడుతూ తమ ఆర్ఎంపీల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అమలు చేయాలని కోరారు. మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ ( నేరడ), సంఘం వ్యవస్థాపకులు షేక్ నజిరుద్దీన్ , జిల్లా కోశాధికారి షేక్.బాబు సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్. ఖాసిం, షేక్. చాంద్ పాషా, జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్. అషా, ప్రచార కార్యదర్శులు షేక్. అమీర్, షేక్ జానీ (శిరాంగిరి), కార్యదర్శులు షేక్. అబ్జల్, షేక్ .మస్తాన్ పాషా, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు షేక్ అహ్మద్ పాష, షేక్. వలి, షేక్ .షాజహాన్, షేక్. నబి, షేక్. మన్సూర్ అలీ, మహిముద్, షేక్ . బాజీ, షేక్. రబ్బాని, షేక్ నబీ, ఈశాక్, షాక్ పాషా, డివిజన్ అధ్యక్షుడు షేక్. జానీమియా, షేక్. రంజాన్ పా షా,షేక్. మౌలానా,షేక్. అఖిల్ అహ్మద్, షేక్ పా షా, షేక్. అజిముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండకదాం


- జిల్లా సదస్సులో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఈనెల 16వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ కార్యక్రమంతో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. మంచి కంటి భవన్ లో జరిగిన ఖమ్మం జిల్లా అఖిలపక్ష కార్మిక సంఘాల సదస్సు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, ఐఎన్టియూసి జిల్లా నాయకులు నరేష్ నాయుడు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమ్మా విష్ణు,ఇఫ్ట్ జిల్లా అధ్యక్షులు వెంకట రెడ్డి బిఆర్టియూ జిల్లా అధ్యక్షులు ఎం దడి. వై పాషా, ఇఫ్ట్ జిల్లా కార్యదర్శి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సు కు ముఖ్య అతిధి లుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎ జలీల్ ఖాన్,సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వర్లు, ఇఫ్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి పాలవంచ కృష్ణ, ఇఫ్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికొచ్చి 10 సంవత్సరాలు పూర్తైనా రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలనుపరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని, అచ్చాదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఏమీ ఒరగలేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారని, నేడు ఉద్యోగ కల్పన పడిపోయి,నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయి ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉందన్నారు. మానవాభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉందని,హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన సూచీ 2023 ప్రకారం 180 దేశాల్లో భారత్ 160 స్థానంలో ఉందన్నారు. బిజెపి నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయిని, 2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారన్నారు. 2019 - 2022 మధ్యకాలంలో 1 శాతంగా ఉన్న బడా కార్పోరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా, పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయిందని, ధరలను నియంత్రిస్తామని వాగ్ధానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయని వారు తెలిపారు. స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారన్నారు. మోడీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకిక వాదాన్ని తారుమారు చేస్తూ నాలుగు అగ్రకులాల ఆధిపత్యాయాన్ని చలాయించుకోవడానికి చాతూర్ వర్ణ వ్యవస్థను అమలులోకి తెచ్చి అంటరానితనాన్ని పెంచి పోషించాలని కుట్టలో భాగంగా హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తుందని వారు విమర్శిం చారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్త్వ శక్తులు ఇప్పుడు రామాలయ ప్రారంభోత్సవం, అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తెచ్చాయని, ఈ కార్యక్రమాన్ని ఒక మతం వారు జరుపుకునే కార్యక్రమంగా కాకుండా, ఇతరుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.జి.క్లెమెంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, ఐఎన్టిఎస్ఏ నాయకులు విప్లవకుమార్, సూరిబాబు, జయరాజు, గాడిరు బాబు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమ్య, జిల్లా ఉపేందర్, శీలం నరసింహ రావు, తిరుమలా చారి, సర్వేశ్వరరావు, చంద్రశేఖర్ ఇఫ్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య , జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎస్.కె లాల్మియా, రాందాస్ గోస్ పుల్లయ్య ఏ శరత్ కంకణాల శ్రీనివాస్, వీరబోయిన వెంకన్న, బిఆర్టియూ నాయకులు సెల్వరాజ్, ఇఫ్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్కే సుబహాన్జిల్లా నాయకులు బోడ నాగేశ్వరరావు గుగులోతు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# శీనన్నకు మంత్రి పదవి...

- శ్రీవారికి మొక్కులు చెల్లించిన ఎంపీపీ మధు



**తిరుపతి, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఇటీవల తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ నేత, ప్రజా నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామికి మొక్కిన మొక్కులు నెరవేరడంతో కొనిజర్ల ఎంపీపీ గోసు మధు సోమవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. పాలేరు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని ఎంపిపి గోసు మధు శ్రీవారికి మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో పాలేరు నియోజకవర్గం లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 50 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తెలిసిందే. ఈ క్రమంలో ఎంపీపీ గోసు మధు తన మొక్కులు చెల్లించుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం ఎంపీపీ గోసు మధు సోమవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శనం చేసుకుని రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా రూ.5116 స్వామివారికి కానుక సమర్పించి ముక్కు చెల్లించుకున్నారు ఎంపీపీ మధుతో పాటు ఈ దర్శనం కార్యక్రమంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ దిగ్గజం, శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి తదితరులు పాల్గొన్నారు.

